క్లుప్తంగా

పశుసంపద పెంపుతో మేలు

ఖమ్మంఅర్బన్: పశు సంపదతో పౌష్టికరమైన ఆహారం లభించడంతోపాటు,సేంద్రియ ఎరువులను లభిస్తుందని, పాడి పరిశ్రమతో ఆర్థికంగా లాభం ఉంటుందని ఇందుకోసం పశు సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని టేకులపల్లి ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సంఘం చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి అన్నారు. నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లి గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెటర్నరీ క్యాంప్ (పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నేజింగ్ డైరెక్టర్ సాకేత్ కుమార్, వెటర్నరీ డాక్టర్ క్రాంతి కుమార్, డైరెక్టర్లు వాకదాని రాం నారాయణ, మన్నేపల్లి రవి, సీఈఓ బుర్రా అశోక్, బీరెడ్డి శేఖర్ రెడ్డి, జక్కంపూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వస్తాం

నేలకొండపల్లి: తెలంగాణలో రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బోదులబండలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ సెంటిమెంట్‌తో కేసీఆర్ పార్టీ ఏర్పాటుచేసి అధికారం అనంతరం పాతాలోకానికి తొక్కరన్నారు. ఇప్పుడు మరోమారు ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్‌తో వస్తున్నారన్నారు. కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల్లో యువత, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సీతయ్య, రాష్ట్ర కార్యదర్శి మురళీ, రాష్ట్ర మహిళ విభాగం ఆర్గనైజర్ ఆనందకుమారి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆనందరావు, మండల ఉపాధ్యక్షుడు శ్రీను, మంజుల పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

నేలకొండపల్లి: మండల కేంద్రంలో నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నెలనెలా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యులు సి.భారవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్న కమిటీని అభినందించారు. సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, కట్టేకోల వెంకన్న, పి.నాగేశ్వరరావు, బి.లక్ష్మి, నరసింహారావు, వైద్యులు అనుదీప్, తస్లీం పాతిమా, హస్సన్‌బాబా, పి.సుబ్బారావు, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వీరాచారి, జిడుగు రాంబ్రహ్మం, సొందుమియా తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన మహోత్సవాలు ప్రారంభం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని కాల్వొడ్డులో ఉన్న శృంగేరి శంకరమఠంలో ఆదివారం సద్గురు త్యాగరాజ స్వామి వారి పంచమ ఆరాధన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పంచరత్న గోష్టి-గాత్ర కచేరి కార్యక్రమాలను నిర్వహించారు. నాదస్వర విద్వాన్ దర్గా సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంగళంపల్లి స్వర్ణ, రాజుమనూరి సరిత, చివుకుల మాధవి, చివుకుల శ్రీవల్లి, పుసులూరి శ్రీలత, దేవరకొండ చైత్రసింధు, పాలకుర్తి ఆంజనేయులు, ప్రసాద్, వినయ్‌కృష్ణ, రాయప్రోలు సుధాకర్‌లు నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఒక్కడు
వినోద	అల వైకుంఠపురంలో
సాయిరాం	కింగ్‌డమ్ ఆఫ్ ద డయోనోసార్స్, అవతార్ 2
ఆదిత్య	18 పేజెస్
శ్రీనివాస	ధమాకా
సుందర్	ఎస్ 5 నో ఎగ్జిట్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	12	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	60	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	30	చుక్కకూర	2
బీర	46		10
దొండ	46	తోటకూర	2
పొట్లకాయ	36		10
చిక్కుడు	50	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	20		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	60		30
క్యారెట్	20	పుదీన	1
బీన్స్	46		20

-ఖమ్మం వ్యవసాయం

వాక్‌వేలో దుర్గంధం

మురుగుతో అధ్వానంగా మారిన వాకింగ్ ట్రాక్

- ప్రారంభించిన ఏడాదికే కంపచెట్లు
- ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ


మురుగు మయంగా మారిన వాకింగ్ ట్రాక్

ఖమ్మంఅర్బన్: నగరంలో ప్రజలకుఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, వ్యాయామపరంగా వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తే కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన వాక్‌వే ప్రారంభించిన ఏడాదికే దారుణంగా మారింది. పేరుకే వాకింగ్ ట్రాక్‌లా ఉన్న చిట్టడివి లాంటి వాక్ వేలో నడవాలంటేనే వాంతివచ్చేలా ఉందంటూ స్థానికులు అంటున్నారు. నగరం నడిబొడ్డున 8, 9 డివిజన్ల పరిధిలో ఉన్న ఎల్‌బీనగర్ సాగర్ కాల్వకట్టపై సుమారు 2 కిలోమీటర్లపైగా రూ.1 కోటి 52 లక్షలతో వాక్‌వే, ఓపెన్ జిమ్ము, మినీపార్క్ పేరుతో అభివృద్ధి చేశారు. నిర్మాణ సమయంలో ఆగమేఘాలతో కోట్లాది రూపాయలతో ఖర్చు చేసి నిర్మాణం చేసిన వాక్ వే, జిమ్ములు మూనాళ్ల ముచ్చటగా మారాయని స్థానికులు వాపోతున్నారు. సాగర్ కాల్వకట్టకు ఇరువైపుల ఇనుప కంచె నిర్మాణం చేసి మధ్యలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఇరువైపుల మొక్కలు నాటించారు. ఎల్‌బీనగర్ వద్ద పార్కులా మొక్కలు నాటి, అక్కడే ఓపెన్ జిమ్ము ఏర్పాటు చేశారు. 2021 ఏడాది అక్టోబర్ 10న నిర్మాణం పూర్తయిన వాక్‌వే ను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ప్రారంభంలో అందంగానే ఉన్న పార్కు తర్వాత నుంచి అధికారులు, పాలకులు పర్యవేక్షణ లేకపోవడంతో ట్రాక్ మొత్తం పిచ్చిమొక్కలతో కంపచెట్లుతో భయంకరంగామారింది. మరోవైపు కాల్వకట్టను అనుకొని ఉన్న నివాసుల వినియోగించే మురుగు నీరు పోయే మార్గం లేక నివాసులు ఆనీటిని వాక్‌వే ట్రాకింగ్ వైపే మళ్లిస్తున్నారు. మురుగు నీటిలో పందులు, కుక్కలు సైర్వవిహారం చేస్తున్నాయి. సాగర్ కాల్వ వంతెన వద్ద ద్వారం ఆనుకొని చెత్తకుండి ఏర్పాటు చేయడంతో పాటు, అక్కడే చెత్తకుప్పలు వేయడంతో అటునుండి రాకపోకలు సాగించాలంటేనే భరించలేని దుర్గంధంగా ఉండటంతో కొంత మంది వాకింగ్ ట్రాక్‌లోకి పోవాలంటేనే భయపడుతున్నారు. అధికారులు, పాలకవర్గంపై ఒత్తిడి చేసి కోట్లు ఖర్చుచేసిన వాక్ వే ప్రజలకు ఉపయోగపడే విధంగా అయినా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. పిచ్చి మొక్కలను, కంపచెట్లు తొలగించి, మురుగు నీరు ట్రాక్ వైపు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.


పిచ్చి మొక్కలతో అధ్వానంగా..


ముఖద్వారం వద్ద చెత్తా చెదారం

నడవాలంటే వాంతివచ్చేలా ఉంది



నగరంలోని ఎల్‌బినగర్‌లో కాల్వకట్టకు ఏర్పాటు చేసిన వాక్ వేలో వాకింగ్ చేయాలన్నా, పార్కులో రాకపోకలు చేయాలన్నా ఓపెన్ జిమ్ముకు వెళ్లాలన్నా భయాకరంగా మారింది. కంపచెట్లు, చెత్త నిల్వల కంప్, భయానకరంగా మారిన కంపచెట్లుతో వాక్ వే వాంతి వచ్చేలా మారింది. ఇప్పటికైనా పాలకులు దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

– వి.మహేష్, ఎల్‌బినగర్ వాసి

ప్రారంభంలో బాగానే ఉంది



ఎల్‌బినగర్ కాలనీ అనుకొని కోట్లాది రూపాయలతో నిర్మాణం చేసి ప్రారంభించిన వాక్‌వే ప్రారంభంలో బాగానే ఉంది. తర్వాత అటు వైపు ఎవరు దృష్టి పెట్టకపోవడంతో కంపచెట్లు పెరిగి, మురుగునీరు పారుతుంది. ఉన్నదాంట్లోనే కొంత మంది వాకింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో ముక్కులు మూసుకోని చేయాల్సి వస్తుంది.

– బి.ప్రవీణ్, స్థానికుడు

అధికారులు పట్టించుకోవడంలేదు



వాకింగ్‌ట్రాక్ సమస్యలపై అనేక సార్లు అధికారులకు చెప్పినాపట్టించుకోవడం లేదు. తమ డివిజన్ పరిధిలో వాకింగ్ ట్రాక్, పార్కు, జిమ్ము వస్తున్నాయంటే సంబర పడ్డాం. కానీ నిర్మాణం చేసిన తర్వాత ఎవరికి ఉపయోగపడక పోవడంతో ఎం లాభం. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రజలకు ఉపయోగ పడే విధంగా బాగు చేయాలి.

– లకావత్ సైదులు, 8వ డివిజన్ కార్పొరేటర్

నృసింహునికి లక్ష్మీ తులసి పూజ


తులసి పూజ చేస్తున్న అర్చకులు, భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరంలోని స్తంభాద్రి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారికి లక్ష్మీ తులసి పూజను నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతుల్లో అర్చకులు శాస్త్రోక్తంగా స్వామి వారిని తులసి మాలలు, పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పదోన్నతులు చేపట్టాలి

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయులకు తక్షణమే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా కార్యవర్గ నిర్వాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని, కుబేరులో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సరేండర్ లీవులు, మెడికల్, జీపీఎఫ్, సప్లిమెంటరీ వేతనాలను తక్షణమే ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్‌లను అనుమతించాలని కోరారు. నాయకులు చిత్తలూరి ప్రసాద్, యలమద్ది వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, జ్యోతి, హరిత, రెబ్బా శ్రీను, హుస్సేన్, చలపతిరావు, కట్టా శేఖర్‌రావు, రత్నకుమార్, జయమ్మ, సుమతి, సుజాత పాల్గొన్నారు.

'హాత్ సే హాత్'ను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

ఖమ్మం సహకారనగర్: ఈ నెల 26 నుంచి నిర్వహించనున్న హాత్ సే హాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు, అనుబంధ సంఘాలు, పట్టణాధ్యక్షుడు, బ్లాక్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యాయన్నారు. గ్రామ పంచాయతీలకు 15 ఫైనాన్స్ కమీషన్ ఇచ్చిన 35వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా ఇతర అకౌంట్లకు బదిలీ చేసి పంచాయతీల అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. సర్పంచ్‌లంతా హాత్ సే హాత్ జోడో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల వీరభద్రం, మహ్మద్ జావీద్, బైరు మనోహర్ రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, యడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, యర్రం బాలగంగాధర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు అధిక నిధులు కేటాయించాలి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు హేమంత్‌రావు, ప్రసాద్ తదితరులు

ఖమ్మంఅర్బన్: ప్రభుత్వాలు క్రీడలకు ఎక్కువ ప్రాముఖ్యతిస్తూ అధిక నిధులు కేటాయించినట్లు అయితే యువత చెడుదారి పట్టకుండా మంచి మార్గంలో నడవటానికి వీలు ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాగం హేమంతురావు అన్నారు. ఆదివారం నగరంలోని కొత్తగూడెంలో పగడాల బసవయ్య వర్ధంతి సందర్భంగా సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖమ్మంనగర స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. గత 22 సంవత్సరాలుగా కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం ఎంతో అభినంద నీయమన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఎస్‌కె. జానిమియా, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రామనాథం, వెంకటేశ్వర్లు, హన్మంతరావు, ఉపేందర్, హుస్సేన్, లక్ష్మీనారాయణ శ్రీనివాసరావు అప్పలస్వామి భాస్కర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం బస్‌డిపో వెనుక రోడ్డు ధన్వంతరీ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనువిందు చేశాయి. అఖిల భారత బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం, ధన్వంతరీ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు నగరానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని ఎం.మానస, ద్వితీయ బహుమతి ఈ.వెంకటలక్ష్మీ, తృతీయ బహుమతి ఎం.సునీతలు పొందారు. ఖమ్మం అడిషనల్ ఎస్పీ బోస్, బిలీఫ్ హాస్పిటల్ చైర్మన్ రామ జ్యోతిలు విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం అఖిల భారత సంక్షేమ సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పరిమి అనంత లక్ష్మీ, కొలిపాక జ్యోతి, సోమరాజు శ్రీదేవి, ఆదిరాజు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వనజీవి దంపతులకు సన్మానం


రామయ్య దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మంరూరల్: ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. మండలంలోని ఖమ్మం రూరల్‌లో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించకుంటే ఉద్యమం ఉధృతం


నిరసన వ్యక్తం చేస్తున్న వర్కర్లకు సంఘీభావం తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: వేతనాలు చెల్లించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, విధులకు వెళ్లేదే లేదని కార్మికులు పేర్కొంటున్నారు. మూడేళ్లగా వేతనాలు ఇవ్వడం లేదని, వేతనాలు లేకుండా పనులు ఎలా చేయాలని, తమ కుటుంబాల జీవనం ఎలా గడుస్తుందంటూ గిరిజన సంక్షేమశాఖ నాల్గో తరగతి ఔట్‌సోర్సింగ్ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రెండవ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు. నగరంలోని ఎస్‌ఎస్‌పీ క్యాంపులో గల గిరిజన మహిళా కళాశాల వసతిగృహం గేటు ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కార్మికులకు మద్దతుగా సీఐటీయూ జిల్లా నాయకులు నర్రా రమేష్, కాంపాటి వెంకన్న, బోడపట్ల సుదర్శన్‌లు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్మికులకు వేతనాలను వెంటనే చెల్లించాలని లేకుంటే వారికి మద్దతుగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సీఐటియు నాయకులు హెచ్చరించారు.

పేద ప్రజలకు అండగా..


ఆర్థిక సాయం అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

కూసుమంచి: వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిళ పాలేరు నియోజకవర్గంలో పేద ప్రజలకు అండగా నిలవబోతున్నారని, రానున్న రోజుల్లో రాజన్న రాజ్యం తీసుకొస్తారని షర్మిళ వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ముత్యాలగూడెంలో బొల్లికొండ వెంకన్న, పాలేరులో జంగం నర్సమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.25వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు పార్టీ నాయకులు ఊడుగు సుధాకర్ ఆధ్వర్యంలో రవీందర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. పార్టీ పాలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల అధ్యక్షుడు వైవీడీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణోత్ ఉపేందర్, నరేందర్‌రెడ్డి, నాగుల్ నాయక్, కిషోర్ నాయక్, బోయిన కృష్ణ, ఉపేందర్, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి


అభివాదం చేస్తున్న సంఘం నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: వాచ్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలని మాజీ కౌన్సిలర్, డీసీఎంస్ డైరెక్టర్ జక్కుల లక్ష్మయ్య కోరారు. ఆదివారం బురాన్‌పురంలో జరిగిన సమైఖ్య రజకసంఘం అపార్టుమెంట్ వాచ్‌మెన్‌ల మహాసభలో ఆయన మాట్లాడారు. అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లు చాలీచాలని జీతాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్నా చౌక్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. కార్పొరేటర్లు బుడిగం శ్రీనివాస్ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్న, సోమయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు నర్సింహరావు, హరి సత్కరించారు. సంఘం అధ్యక్షుడు వీరబాబు, వెంకటరమణ, నరసింహరావు, వీరబాబు, రవికుమార్, దర్గయ్య, యాలాద్రి, పుష్ప, సత్యనారాయణ, శ్రీనివాస్, రాంబాబు, రామకృష్ణ, భద్రయ్య, హరీష్ పాల్గొన్నారు.

పరామర్శ..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటున్న ఆర్‌అండ్‌బీ ఈఈ శ్యాంప్రసాద్ తల్లి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఆదివారం వేర్వేరుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, టెలికాం సలహా మండలి సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, మిక్కిలినేని నరేంద్ర, తుమ్మల వెంట సాదు రమేష్‌రెడ్డి, తుపాకుల వెలగొండ స్వామి, ఎంపీటీసీ బాలు నాయక్, పోట్ల వీరేందర్ తదితరులు ఉన్నారు.

అండర్ పాస్ మంజూరు చేయించా..


నేలకొండపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: గువ్వలగూడెం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అండర్ పాస్ మంజూరు చేయించినట్లు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. గ్రామ ప్రజలు నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన ప్రసంగించారు. ఏ సమస్య వచ్చినా మీ వెంట నేను ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, ఎంపీపీ వజ్జా రమ్య, రైతు సమన్వ సమితి మండలి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, పార్టీ మండలాధ్యక్షుడు బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడులో కందాల ఉపేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని సుబ్లేడులో కందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఫెక్స్, ప్రసూన ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భాషబోయిన వీరన్న పాల్గొన్నారు.

పరామర్శ..

మండలంలోని హస్నాబాద్ గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన పసలాది నగేష్‌ని, అనారోగ్యంతో బాధపడుతున్న అనబత్తుల సుజాతను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

కూసుమంచి: మండలంలోని దేవుడితండాలో ఇళ్లపై నుంచి 11 కేవీ విద్యుత్ తీగలు వెళ్లి ప్రమాదకరంగా మారింది. పలుమార్లు హైటెన్షన్ విద్యుత్ సరఫరాతో గృహోపకరణాలు కాలిపోయాయి. తమ సమస్యలు తొలగించాలని తండా వాసులు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేశారు. దీనిలో భాగంగా ఆదివారం ఏడీఏ కోక్యా నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది 11 కేవీ విద్యుత్ లైన్‌ను ఇండ్లపై నుండి తప్పించి వేరే లైన్ వేశారు. ఈ పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మం సహకారనగర్: ఈ నెల 13, 14వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావులు కోరారు. ఆదివారం సంఘం కార్యాలయంలో మహాసభల పోస్టర్లను, చీరలను ఆవిష్కరించారు. అనంతరం వారు మహాసభలను కేరళ మాజీ ఆరోగ్యశాఖామంత్రి కెకె శైలజ ప్రారంభించనుండగా విద్యాశాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రి వెంకన్న, రంజాన్, సురేష్, నాగేశ్వరరావు, రాందాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత జరిగిన సమావేశంలో సావిత్రిబాయి జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీకాంతం, టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చావా దుర్గాభవానిలు డిమాండ్ చేశారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అలరించిన సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం స్వర మాధురి కల్చరల్ యూనిట్ నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. కల్చరల్ యూనిట్ అధ్యక్షుడు ఆదరాజు పురుషోత్తమరావు బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయకులు రిటైర్డ్ డీటీ ఎ.గణపతిరాజు, కె.జనార్ధన్‌రావు, కొలిశెట్టి సుధాకర్‌రావు, పిన్నెల్లి యాదగిరి పాటలు పాడి అలరించారు. ఈ సందర్భంగా వృద్ధ గాయకురాలు గోదాదేవిని కల్చరల్ యూనిట్ ప్రతినిధులు సత్కరించారు. నెలనెల వెన్నెల నిర్వహకులు ఏఎస్‌కుమార్ గాయకులను ప్రోత్సహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖమ్మం సహకారనగర్: వైరాలోని రవీంద్రనాథ్ ఠాగూర్ విద్యాలయంలో 2000–2001వ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం నగరంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు రమేష్, ఎండి వై పాషా, పెద్దపోలు రమేష్, గుడిమెట్ల మోహన్‌రావు, బోడేపుడి సరిత, కోటేశ్వరరావు, జీవని, అజయ్,రాజు, విజయ్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

లీకవుతున్న నీటితో మురుగు..



మండలంలోని వీవీపాలెం పంచాయతీలోని సాగర్ ప్రధాన కాల్వ వంతెన వద్ద వేపకుంట్ల రోడ్డులో వంతెన ఆనుకొని పైపు లైన్ నీరు లీకవుతుంది. దీంతో ఆ నీరు పారుతూ వంతెనపైకి వస్తోంది. దీంతో అక్కడ గుంతలు పడి మురుగుమయంగా మారింది. నిత్యం అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- రఘునాథపాలెం

ప్రశ్నించాల్సిన అధికారి : ఉపేందర్, గ్రామ కార్యదర్శి వీవీపాలెం
సెల్ నంబర్ : 9030673290